తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
02 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

## హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 01(జనంసాక్షి) :**
హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సఖి సెంటర్ లోనే రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. సఖి కేంద్రంలో కౌన్సిలింగ్ అందుకుంటున్న వివిధ జంటలను కలెక్టర్ సఖి సెంటర్ ద్వారా అందుతున్న సేవలు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని, ఇటువంటి కేసుల పై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖి సెంటర్ కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి , సఖి సెంటర్ కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15 లోపు హెచ్.ఎల్.బీ బ్లాక్ నిర్ధారణ పూర్తి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 01(జనంసాక్షి) :**
జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 15 లోపు హెచ్.ఎల్.బీ బ్లాక్ నిర్ధారణ ప్రక్రియ పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం జనగణన 2027 పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జనగణన 2027 రెండు దశలలో జరుగుతుందని, ప్రస్తుత సంవత్సరం హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుంచి ప్రారంభం అవుతుందని, ప్రతి ఇంటికి సంబంధించి 35 ప్రశ్నల వివరాలు నెల రోజుల వ్యవధిలో సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 2027 లో హౌస్ లిస్టింగ్ ప్రకారం జనాభా వివరాల సేకరణ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి 300 ఇండ్లు/800 జనాభా ఒక బ్లాక్ గా (హెచ్.ఎల్.బీ) నిర్దేశించి జనాభా లెక్కల చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫీల్డ్ సర్వే సమయంలో మనం వేసుకునే అంచనా కంటే ఎక్కువ ఇండ్లు ఉండే అవకాశం ఉన్నందున 15 శాతం అధికంగా ఎన్యుమరేటర్లు నియామకం చేపట్టాలని అన్నారు.పట్టణ ప్రాంతాలలో హెచ్.ఎల్.బీ లు మరింత పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల వారీగా ఏర్పాటు చేయనున్న హెచ్.ఎల్.బీ. పేపర్ మీద రిపోర్ట్ సిద్దం చేసుకొని ఆన్ లైన్ నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి హెచ్.ఎల్.బీ పరిధిలో ఉన్న ఇండ్లు, ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, ఆట స్థలాలు, ఆసుపత్రులు ఏం ఉన్నాయో సరిగ్గా ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. హెచ్.ఎల్.బీ ప్రక్రియ ఎంత పకడ్బందీగా చేసుకోగలిగితే రాబోయే 1.5 సంవత్సరాల కాలం పాటు జనాభా లెక్కల కార్యక్రమం అంత ప్రశాంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. హెచ్.ఎల్.బీ విభజన రాబోయే 10 రోజులలో తహసిల్దారులు స్థానిక పంచాయతీ కార్యదర్శి మున్సిపల్ కమిషనర్లు సహకారంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 200 నుంచి 300 ఇండ్లు ఉన్న చిన్న చిన్న గ్రామ పంచాయతీలు, వార్డుల హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 15 లోపు తుది హెచ్.ఎల్.బీ నిర్ధారణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ సమయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు.జనగణన 2027 కార్యక్రమం చాలా ముఖ్యమైన అంశమని, దీనిని ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. హౌస్ లిస్టింగ్ నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 1400 ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అంచనా వేశామని, ప్రతి గ్రామం మున్సిపాలిటీ పరిధిలో ఎంతమంది ఎన్యుమరేటర్ అవసరం ఉన్నారో వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డిఓ లు బి. గంగయ్య, సురేష్ , ఎంపీడీవోలు, తహసిలాద్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా 2వ సారి ఎన్నికైన మారం జగదీశ్వర్ కు ఘన సన్మానం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :**
తెలంగాణ ఎన్జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ ని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో, సంఘ నాయకులు, సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన రాగి శ్రీనివాస్, రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీగా ఎన్నికైన సర్దార్ హర్మీందర్ సింగ్ ని ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఉద్యోగుల హక్కులు, సంక్షేమం వారి పరిరక్షణపై విస్తృతంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, బకాయిలు పెండింగ్ డిఏలు, హెల్త్ కార్డుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం , పిఆర్సి అంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవలి పరిణామాల దృష్ట్యా ఉద్యోగుల సహనం సరిహద్దులు దాటిందని, సమస్యలు పరిష్కారం కానిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమ కార్యాచరణ తప్పనిసరిగా ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యంగా ఈ నెల 7వ తేదీన జరగనున్న జేఏసీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని తెలిపారు. రిటైర్ అయిన ఉద్యోగులు కొత్త జీవిత దశలోకి అడుగుపెడుతున్న సమయంలో వారికి ఆర్థిక భద్రత ఎంతో అవసరం, ప్రభుత్వం సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన చెల్లించి వారికి బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు ఎమ్ ఎ హమీద్, సుద్దాల రాజయ్య గౌడ్, నాగేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, జావిద్ అలీ, పెండ్యాల కేశవరెడ్డి, మారుపాక రాజేష్ భరద్వాజ్, సందీప్ రావు, సుమంత్ రావు, ఏవి రాజేశ్వరరావు, పోలు కిషన్, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, కొండయ్య, శారద, సునీత, హరిప్రియ, కరుణ, రమాదేవి, శంకర్, ప్రభాకర్ రెడ్డి, హర్మీందర్ సింగ్, సంఘానికి చెందిన పలువురు జిల్లా, రాష్ట్ర నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర

### హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణపు పనులను నూతన డబల్ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి,ఏప్రిల్ 01(జనంసాక్షి) :**
ఓదెల మండలం రూప్ నారాయణపేట, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను ప్రజా ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం రోజున పరిశీలించారు.ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం శ్రీ విజయరమణ రావు సీఎం రేవంత్ రెడ్డి చే రూ.80 కోట్లను మంజూరు చేయించి పనులను చేపట్టడం జరిగింది. నిబంధనల ప్రకారం నాణ్యతతో పనులను చేపట్టాలని, పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఇంజనీర్లకు, అధికారులకు సూచించారు. అలాగే, బ్రిడ్జికి అనుబంధంగా చేపట్టిన పొత్కపల్లి గ్రామ శివారులోని సిసి రోడ్డు పనులను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం పోతకపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు రూ. 27 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న డబల్ రోడ్డు పనులను గౌరవ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించి రోడ్డు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.తదుపరి ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామంలో శ్రీ. శివ పంచాయతన అభయాంజనేయ దేవాలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రోజున అవాహిత దేవత ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, అవాహిత దేవత ఈవణం,నిత్యపూర్ణహుతి, మంగళహారతి మంత్రపుష్ప మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయంలో కుటుంబ సమేతంగా చండీయాగం మరియు హోమం నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు దంపతులు.ఈ కార్యక్రమంలో మూల ప్రేమ సాగర్ రెడ్డి, మరియు అధికారులు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి.. ఉత్పాదకత లక్ష్యసాధనలో

## జీడీకే. ఓసిపి.5 ఉద్యోగులు పనితీరు భేష్

### సింగరేణి ఆర్.జీవన్ జీఎం లలిత్ కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**ఆర్.జి-1 ఓసి.5 ప్రాజెక్ట్ లో ఉద్యోగులు అత్యుత్తమ పనితీరుతో నిర్దేచించిన ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక ఉత్పత్తి ఉత్పాదక లక్ష్యా సాధనలో కేటాయించిన లక్ష్యం 32,00,000 లక్ష్యల టన్నులు, బొగ్గు రవాణాకు కేటాయించిన 33,39,798 లక్షల టన్నులకు గాను అదనంగా 34,09,365 లక్షల టన్నుల అత్యధిక రవాణా రికార్డును నెలకొల్పినట్లు సాధించడం జరిగినదని విశేషమన్నారు. ఈ రికార్డును నెలకొల్పిన సందర్భంగా అర్జీ.1 జియం డీ లలిత్ కుమార్ జిడికే ఓసి.5 ప్రాజెక్ట్ సందర్శించి ఉద్యోగులను, సూపర్వైజర్లను, అధికారులను, యునియన్ ప్రతినిధులను అభినందించి ఈ విజయానికి కారణమైన వారికి బహుమతులు అందజేసి అందరికి మిటాయిలు పంచిపెట్టారు. ఈ విజయానికి కారణమైన సింగరేణి డైరెక్టర్స్ మరియు చైర్మన్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా జియం మాట్లాడుతూ ఇది అందరి సమిష్టి కృషితో అత్యుత్తమ పనితీరుతో పరస్పర సహకారం, సమన్వయం, క్రమశిక్షణ, అంకితభావంతోనే ఈ రికార్డు సాధ్యమయిందని జిఎం ప్రశంసించారు. ఈ అద్భుత విజయాలు ఆర్.జి.× ఏరియాకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఈ విజయాలు స్పూర్తినిస్తాయని తెలిపారు. ఇదే విధంగా వచ్చే ఆర్థిక సంవత్సారానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను కూడా ఇదే స్పూర్తితో అధిగమించాలని జియం తెలిపారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, స్టాటుటరి మేనేజర్ రమేష్ బాబు, మేనేజర్ అనిల్ గబాలే, డిజియం క్వాలిటీ బ్రహ్మాజీ, సియంవోఎఐ ఆర్.జి.1 ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమౌళి, గని క్వాలిటీ ఇంచార్జ్ ఏ.రవి, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ ఆర్ మహేష్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరి గుర్రం ప్రభుదాస్, పీసీ పటేల్ కాంట్రాక్ట్ మేనేజర్ గౌరంగ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

## పాత లేబర్ చట్టాల్ని కొనసాగించాలి



**గోదావరిఖని, జనంసాక్షి :** కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడుల ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బ్లాక్ డే టూ పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా గోదావరిఖని గాంధీ చౌరస్తాలో జిల్లా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎన్ టీ యు సి నుండి భూమళ్ళ చందర్, ఏ ఐ టీ యు సి నుండి శనిగల చంద్రశేఖర్,సి ఐ టి యు నుండి వేల్పుల కుమార స్వామి,ఐ ఎఫ్ టీ యు నుండి ఈ నరేష్, టీ యు సీ ఐ ఈ రాజేందర్‌లి లు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతాయని వీటిని రద్దు చేయాలని పాత లేబర్ చట్టాలను కొనసాగించాలని గత ఐదు సంవత్సరాలుగా దేశంలో ఉన్న కార్మిక సంఘాలన్నీ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు సమ్మెలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగిరాలేదని చివరికి ఈ ఏప్రిల్ 1తేదీ నుండి అమలు చేయుటకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని దీనివలన కార్మిక వర్గానికి రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని కార్మిక వర్గం అంతా ఐక్యంగ ప్రతిఘటించి నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు అయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘాల నాయకులు చిలుక శంకర్, తోకల రమేష్, మేదరి సారయ్య, కరీం,ఐ రాజేశం, నరిమెట్ల నరసయ్య,ఎం దుర్గయ్య, కే ఎల్లయ్య,ఎడ్ల రవికుమార్, పెరిక వెంకటస్వామి, డి బుచ్చమ్మ, పెరిక మొండయ్య, కట్ల శివ సతీష్ కుమార్, మోహన్,ఎస్ ప్రసాద్, పోగుల శేఖర్, కిషన్, బి.లింగన్న, అజీముద్దీన్, సమీర్, పరమేష్, రాయపోచం. తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా సీతారాముల కళ్యాణం

**ముస్తాబాద్ ఏప్రిల్ 01( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండుగ ఘనంగా నిర్వహించారు పోతుగల్ గ్రామస్తులు. రెండు రోజులు ఈ పండుగ వేడుకల్లో ఒకరోజు దేవుని కళ్యాణం మరుసటి రోజు దేవుని ఊరేగింపు రంగ రంగ వైభవంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం దేవుని ప్రసాదం భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తన్నీరు,. గౌతమ్ రావు. తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు బాపురావు, మాజీ సర్పంచి దావతి పాండరి, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్, మల్లారావు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు కుల సంఘాలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిడికె 11వ గని కార్మికుల అనేక సమస్యలు పరిష్కరించాం

### ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను




**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో కార్మికుల కు చెందిన అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, ఇంకా కొన్ని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు లు వెల్లడించారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి జిడికె 11వ ఇంక్లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలు 2023 డిసెంబర్ 27 న జరుగగా సింగరేణి వ్యాప్తంగా, అర్జీ వన్ లో ఏఐటియుసి ని గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత గని లో గత పది సంవత్సరాలుగా కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం లో ఏఐటియుసి ఏరియా లెవల్ మరియు కార్పోరేట్ లెవెల్ లో పలు సార్లు జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల డిమాండ్ లను యాజమాన్యం దృష్టికి తీసికెళ్ళి పరిష్కారం చేశామని, ఇంకా కొన్ని కార్మిక సమస్యలు పరిష్కారం దిశలో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా జిడికె 11వ ఇంక్లైన్ లో పని చేస్తున్న కార్మికుల కు విధులకు హాజరు కావడం కోసం ఓసిపి 5 వల్ల గతంలో టూ ఇంక్లైన్ నుంచి గని కి చేరుకోవడానికి చాలా దూరం తో పాటు, రోడ్డు ప్రమాదంలో చాలా మంది కార్మికులు మృతి చెందడం తో పాటు గాయాల పాలయ్యారని, ఇట్టి సమస్య పరిష్కారం కోసం ఏఐటియుసి యాజమాన్యం తో మాట్లాడి ఓసిపి 5 చెక్ పోస్ట్ నుంచి 11వ ఇంక్లైన్ వరకు కేవలం కార్మికుల సౌకర్యార్థం పాత రోడ్డు పై విధులకు హాజరు కావడం కోసం అనుమతి ఇప్పించడం జరిగిందని, అదేవిధంగా అట్టి రోడ్డు గుంతలు గా ఉందని దాన్ని సి.సి రోడ్డు గా మార్చాలని యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం కోసం కార్పొరేట్ కు నిధుల మంజూరు కోసం నోట్ పంపడం జరిగిందని వారు పేర్కొన్నారు. సి.సి రోడ్డు వచ్చే వరకు బురద కాకుండా కంకర చూర ను పోసేందుకు అర్జీ వన్ యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. అదేవిధంగా టైం రేటెడ్ పోస్టులను కార్మికుల కు ప్రమోషన్స్ ప్రతి సంవత్సరం ఆలస్యం చేయకుండా వెంటవెంటనే ఇప్పించడం జరిగిందని వారు పేర్కొన్నారు. జిడికె 11వ ఇంక్లైన్ లో గత పది సంవత్సరాలుగా రానటువంట సపోర్టుమెన్ మొఖద్దం, టింబర్ మెన్ మొఖద్దం, ట్రామర్ మొఖద్దం, టెండాల్ సూపర్ వైజర్ మరియు ఎల్.హెచ్.డి ఆపరేటర్ ప్రమోషన్ లు ఇప్పించడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా గని లో కార్మికుల కు ఏదైనా ప్రమాదం జరుగుతే హాస్పిటల్ కి వెంటనే వెళ్ళేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా గని పై 24 గంటలు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదే విధంగా 11వ ఇంక్లైన్ చెక్ పోస్ట్ నుంచి గని వరకు బి.టి రోడ్డు వేయించడం తో పాటు గని పై లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. గని పై ఉన్న క్యాంటీన్ కు మరమ్మతులు చేయించడం జరిగిందని, వెండర్, కుక్ పోస్ట్ లను భర్తీ చేయడం జరిగిందని, క్యాంటీన్ లో టిఫిన్ ఇండ్లి కి సాంబారు తో పాటు చట్నీ ఏర్పాటు చేయించడం జరిగిందని వారు తెలిపారు. గని పై ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ లను ఎప్పటి కప్పుడు ఫిల్టర్ లను మార్పించడంతో పాటు మెయింటనెన్స్ చేయుటకు యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేయడం జరిగిందని వారు తెలిపారు. గనిలో నాలుగో సీం వన్ డిప్ కు కార్మికులు చేరుకునేందుకు చైర్ లిఫ్ట్ తొందరగా ఏర్పాటు చేయాలని అర్జీ వన్ స్ట్రక్చర్ సమావేశాల్లో యూనియన్ అడిగిన మేరకు కర్వ్ స్టేషన్ లో మెటీరియల్ టెండర్ రాలెదని తెలుపగా ఈ విషయాన్ని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారి దృష్టికి తీసుకెళ్లి డైరెక్టర్ లెవెల్ లో మాట్లాడి టెండర్ వేయించి కర్వ్ స్టేషన్ కు మెటీరియల్ ను తెప్పించడం జరిగిందని, దాని నిర్మాణం పనులు జరుగుతున్నాయని, ఈ వారం లో చైర్ లిఫ్ట్ ప్రారంభం కానుందని వారు పేర్కొన్నారు. గని పై ఉన్న డిన్నర్ షెడ్ కు కార్మికులు భోజనం చేసే సమయంలో కోతులు, కుక్కల బెడద నుంచి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు షెడ్ చుట్టూ ఇనుప జాలి ఏర్పాటు చేయించడం జరిగిందని, అదేవిధంగా వాటర్ ట్యాప్ లు ఏర్పాటు చేయాలని మైన్స్ కమిటీ లో అడుగగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. గని పై వేసవి దృష్ట్యా కార్మికులు ఉక్క పోత తో ఇబ్బందులు పడుతున్నారని ఇరవై ఫ్యాను లు ఈ వారం లో ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని వారు పేర్కొన్నారు. గని పై మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం విశ్రాంతి గదులు, వాష్ రూముల ఏర్పాటు తో పాటు అండర్ గ్రౌండ్ లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు పని స్థలాల వద్ద టాయిలెట్ లు ఏర్పాటు చేయించడం జరిగిందని వారు తెలిపారు. గని లో అండర్ గ్రౌండ్ లో పని చేస్తున్న ట్రేడ్స్ మెన్ లకు సీనియారిటీ ప్రాతిపదికన సర్ఫేస్ కు పంపాలని యాజమాన్యం తో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడి వారిని ఓసిపి 5, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్, సివిల్ డిపార్ట్మెంట్, సి.ఎస్.పి తదితర డిపార్ట్మెంట్ లకు పంపించడం జరిగిందని వారు పేర్కొన్నారు. గని పై కార్మికుల వస్తువులను జాగ్రత్త పరచుకోవడం కోసం లాకర్లు ఏర్పాటు చేయాలని ఏరియా లెవల్ స్ట్రక్చర్ సమావేశంలో అడుగగా యాజమాన్యం కార్పొరేట్ కు నోటు పంపగా, డైరెక్టర్ ఫా స్థాయి మీటింగ్ లో కూడా సింగరేణి వ్యాప్తంగా లాకర్లు ఏర్పాటు చేయాలని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళగా యాజమాన్యం ఏర్పాటు కు అంగీకరించిందని, త్వరలోనే ఏర్పాటు కోసం కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గని పై ల్యాంపు రూం ముందు షెడ్ లో ర్యాక్స్ ఏర్పాటు కోసం సివిల్ డిపార్ట్మెంట్ వారు కొలతలు తీసుకోవడం జరిగిందని త్వరలోనే ర్యాక్ లు ఏర్పాటు చేస్తారని వారు పేర్కొన్నారు. గని పై బైక్ పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేయించడం జరిగిందని వారు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం లో ఏఐటియుసి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి గని పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశెల నరేశ్, నాయకులు మందల కిరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకు సిఐటియు ధర్నా




**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 1 ( జనం సాక్షి )**కరీంనగర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు కార్మికులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ, ఈ లేబర్ కోడ్స్ కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా మార్చే ప్రమాదం ఉందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 2019--2020లో 4 కోడ్స్‌గా మార్చడం కార్పొరేట్లకు అనుకూలమని విమర్శించారు.కార్మికులు గత 6 సంవత్సరాలుగా నిరసనలు కొనసాగిస్తున్నారని, 2026 ఫిబ్రవరి 12న జరిగిన సార్వత్రిక సమ్మెలో సుమారు 30 కోట్ల మంది పాల్గొన్నారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం కోడ్స్ అమలుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీస వేతనాలపై కూడా అన్యాయం జరుగుతోందని, కేంద్రం నిర్ణయించిన రూ.171 ఫ్లోర్ వేతనం కార్మికులకు సరిపోదని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో లేబర్ కోడ్స్ రద్దు వరకు కార్మిక వర్గం దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొన్నం రవి, టి ఎం ఎస్ ర్ యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజయ్య మిరుపాల, కరీంనగర్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కొండి వెంకటేశ్వర్లు, పూదరి హరీష్ , కోశాధికారి కాంతాల సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వి కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శులు పబ్బ నరేందర్, మదన్మోహనా చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐకి ఆర్థిక సహాయం అందించాలి

## సిపిఐ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు




**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 1 ( జనం సాక్షి)**కరీంనగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి ప్రజలే వెన్నుదన్నుగా నిలవాలని సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. వందేళ్లుగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐకివిరివిగా ఆర్థిక సహాయం అందించాలని కోరారు.భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ 1 నుండి 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఐ సామూహిక నిధి, విరాళాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం కరీంనగర్ నగరంలోని గణేష్ నగర్ కమాన్ చౌరస్తాలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌తో కలిసి చాడ వెంకటరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ సమాజ స్థాపన, వర్గ దోపిడీ నిర్మూలన, కార్మిక వర్గ శ్రేయస్సు, రైతుల అభ్యున్నతి లక్ష్యంగా 1925 డిసెంబర్ 25న సిపిఐ ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలే తమ సమస్యలుగా భావించి పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు.రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణలు, కార్మిక చట్టాలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం వంటి అనేక ప్రజా ప్రయోజన చట్టాల అమలుకు సిపిఐ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.
స్వలాభం, అధికారాల కోసం ఏర్పడిన అనేక పార్టీలు కాలగర్భంలో కలిసిపోయాయని, కానీ వందేళ్లుగా ప్రజల కోసం పోరాడుతున్న సిపిఐని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలు, కార్యాలయాల నిర్వహణ కోసం ఆర్థిక సహాయం అందించి కమ్యూనిస్టు శ్రేణులకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మీ, టేకుమల్ల సమ్మయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య, బోయిని తిరుపతి, న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బండ రాజిరెడ్డి, చొక్కల్ల శ్రీశైలం, మావురపు రాజు, మచ్చ రమేష్, బావండ్లపెల్లి యుగేందర్, కొట్టె అంజలి, బూడిద సదాశివ, నగర సిపిఐ నాయకులు బాకం ఆంజనేయులు, నగునూరి రమేష్, కసిరెడ్డి సందీప్ రెడ్డి, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**కాగితాలకే పరిమితం అవుతున్న కోట్లాది రూపాయలు**

**పంటలు ఎండుతున్న పట్టించుకోని మంత్రి పొన్నం**

**విద్యుత్ కోతలు,సాగునీరు అందక నష్టపోతున్న రైతన్నలు**



చిగురుమామిడి ఏప్రిల్1(జనంసాక్షి):రైతులకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలో సాగునీరు అందక వందలాది ఎకరాల పంట పొలాలు ఎండుతున్నాయని బాధిత రైతులను పట్టించుకునే నాధుడే లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ధ్వజమెత్తారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని బరిగెలపల్లెలో విద్యుత్ కోతలతో పాటు,సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలను బాధిత రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు.పంటలు ఎండిపోయిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మామిడి అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు మంజూరు చేసిన కోట్లాది రూపాయలు కేవలం అంకెలతో,కాగితాలకే పరిమితమయ్యాయి అని మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ రైతుల సమస్యను చూసి చలించిపోయి గౌరవెల్లి ప్రాజెక్టును 90శాతం పూర్తి చేసి కొంత ప్రాంతానికి సాగునీరు అందించి రైతులను ఆదుకుందన్నారు.ప్రాజెక్టు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నాయకులతో కేసులు వేయించి అడ్డుకున్నారని మండిపడ్డారు.వరి,మొక్కజొన్న పంటలు సాగునీరందక ఎండిపోతున్న కనీసం మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.గ్రామాల్లో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు ఎండిన వరి,మొక్కజొన్న పంటలు కనిపించడం లేదని అంజయ్య ప్రశ్నించారు.మొంతా తుఫాన్ తో కారణంగా పెద్ద ఎత్తున రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి ఎకరాకు 50వేలు ఇచ్చి ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలుమార్లు కోరిన రూపాయి బిళ్ళ ఇవ్వలేదని మండిపడ్డారు.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ రైతులను దగా చేసిందన్నారు.రైతు భరోసా వేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులపాలు చేస్తుందన్నారు.ఇప్పటికైనా ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50వేల రూపాయల పరిహారం అందజేసి ఆదుకోవాలని,వెంటనే సాగునీరు అందించేలా కాలువలు పూర్తి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేష్,ఉప సర్పంచ్ వడ్లకొండ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు మంద శ్రీనివాస్,రైతులు బరిగెల సంపత్(దుబ్బుల),కూన సురేష్,పెసరి స్వామి,బరిగెల సదానందం,బరిగెల స్వామి, బరిగెల శ్రీకాంత్, పెసరి సదానందం,బరిగేల లక్ష్మణ్,అన్నవేని మల్లయ్య, బరిగెల మహేష్,బరిగెల వెంకయ్య,పెసరు నర్సయ్య, బరిగెల తిరుపతి,బరిగెల సది, బరిగెల సాయికిరణ్, కొలిపాక శ్రీను,చన్నవేని సతీష్,పెసరు కుమార్, బరిగెల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ.వన్ జీఎం కార్యాలయంలో ధనలక్ష్మి పూజ

## జిఎం డి లలిత్ కుమార్



**గోదావరిఖని,జనంసాక్షి:** సిం గరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరమును పురస్కరించుకోని ఫైనాన్స్, ఎకౌంట్స్ డిపార్ట్ మెంట్ డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి అధ్యక్షతన ధన లక్ష్మీదేవి పూజను శాస్రోక్తముగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతు 2025-26 ఆర్థిక సంవత్సరమును ముగిసి నూతన ఆర్థిక సంవత్సరము 2026-27 గణాంకాలు ఏప్రిల్ నెలలో మొదలయి మార్చితో ముగుస్తాయని కనుక ప్రతి ఆర్థిక సంవత్సరము మొదటి రోజున ఈ విధంగా ధన లక్ష్మీదేవి పూజ చేయడం అనావాయితిగా వస్తుందని తెలిపారు. లక్ష్మి దేవి కృప కటాక్షాల కొరకు సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకథా పెంపొందించుకొని మంచి లాభాల బాటలో ముందుకెళ్ళాలని ఫైనాన్స్, ఎకౌంట్స్ విభాగపు అధికారులు, ఉద్యోగులు ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గొని లక్ష్మి దేవి ఆశీస్సులు తీసుకుంటే ఈ ఆర్థిక సంవత్సరము అంతా మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటి పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అకౌంట్స్ అధికారులు క్రాంతి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెస్ ఎన్పీడీసీఎల్ అధికారుల పర్యవేక్షణలో




**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 1 (జనం సాక్షి)**అవును మీరు విన్నది నిజమే, సెస్ ఏప్రిల్ ఒకటి నుండి ఎన్పీడీసీఎల్ పర్యవేక్షణలోకి పోనుంది. సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం గత యాభై ఏడు సంవత్సరాల నుండి నాణ్యమైన విద్యుత్తును అటు రైతులకు, ఇటు నేత కార్మికుల దృష్ట్యా పవర్లూమ్ లకు విద్యుత్తును సరఫరా అందిస్తున్న విషయం తెలిసిందే .అలాంటి సంస్థ యొక్క లైసెన్స్ గడువు మార్చి 31 నాటికి ముగియడం రెన్యువల్ కాకపోవడంతో ఏప్రిల్ 1న ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వరుణ్ రెడ్డి నేటి నుండి సెస్ పర్యవేక్షణలో ఉంటున్నట్లు బుధవారం స్పష్టం చేశారు.సెస్ లో జరుగుతున్న పరిణామాలతో అటు రైతుల్లోను, ఇటు నేత కార్మికుల్లోను ఉత్కంఠ నెలకొంది. విద్యుత్ సేవలను అందిస్తున్న సెస్ లైసెన్స్ రెన్యువల్ నిలిపివేత చర్చనీయాంశంగా మారింది. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న సెస్ ప్రతిష్టాత్మకమైన పేరు గడించింది. లైసెన్స్ రెన్యువల్ కాకపోవడంతో ఎన్పీడీసీఎల్ పర్యవేక్షణలోకి వెళ్ళింది.ఏప్రిల్ ఒకటి నుండి అనూహ్యంగా సెస్ కు సంబంధించిన బాధ్యతలన్నింటిని ఎన్పీడీసీఎల్ పర్యవేక్షణలోకి తీసుకుంటున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు ఎలాంటి ఆందోళనకు గురికా వద్దని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్, పి,డీ,సీ,ఎల్, సిఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ సెస్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందవద్దని, కరెంటు నిరంతరంగా అందిస్తామని, రానున్న వేసవికాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

# టోల్ ప్లాజాల వద్ద క్యాష్ లెస్ పేమెంట్స్




**ముస్తాబాద్ ఏప్రిల్ 01 జనం సాక్షి)** జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక సమాచారం అందించింది, ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవుతుంది. దీంతో కొన్ని కొత్త నియమాలు అమల్లోకి వస్తాయని ప్రకటించింది, ఈక్రమంలోనే ఏప్రిల్ 1న వాహనదారులకు కీలక అలర్ట్ జారీ చేశారు.నేషనల్ హైవేల మీద ప్రయాణించేవారికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 1 నుంచి అంటే ఈరోజు నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేశారు. దీని గురించి జాతీయ రహదారుల సంస్థ గత నెలలోనే ప్రకటించింది.ఆ ప్రకారం.. ఏప్రిల్ 1 నుంచి నేషనల్ హైవేల మీద ప్రయాణించే వాహనదా రులు.. ఇకపై టోల్ ఫీజులను ఫాస్టాగ్, లేదా యూపీఐ వంటి డిజిటల్ పద్ధతుల్లో మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈమేరకు మంగళవారం అర్ధరాత్రి నుంచి దేశంలోని అన్ని నేషనల్ హైవేలు, ఎక్స్‌ప్రెస్ రహదారులపై ఈ కొత్త నిబంధన అమల్లోకి వచ్చింది.మిగతా సమయాల్లో ఎలా ఉన్నా పండగ సమయాల్లో టోల్ ప్లాజాల వద్ద టోల్ ఫీజు చెల్లింపులో ఆలస్యం కారణంగా కిలోమీటర్ల మేర రోడ్డు మీద బారులు తీరి ఉంటాయి. ఈక్రమంలో వాహనాల రద్దీని తగ్గించి. ప్రయాణ సమయాన్ని ఆదా చేయాలనే లక్ష్యంతో నగదు రహిత విధానాన్ని అమలు చేస్తున్నారు. సు మారు 98 శాతం నేషనల్ హైవే టోల్ ప్లాజాల్లో ఇప్ప టికే టోల్ చెల్లింపులు ఫాస్టాగ్ ద్వారానే జరుగుతున్నాయి.అయితే దీన్ని పూర్తి స్థాయి లో డిజిటల్‌కు మార్చాలనే ఉద్దేశంతో ఎన్‌హెచ్‌ఏఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల. టోల్ వసూళ్లలో పారదర్శకతను పెంచడం మాత్రమే కాక. వాహనాలు టోల్ గేట్ల వద్ద ఎక్కువ సేపు నిరీక్షించ కుండా త్వరగా వెళ్లేందుకు దోహదం పడుతుంది.

# అడుగులేస్తూ... అంజన్నను స్మరిస్తూ! మహా పాదయాత్ర

## దండుతో కదిలిన ధావన్ పెల్లి అంజన్న స్వాములు



**రాయికల్ జనం సాక్షి :**రాయికల్ మండలం దావన్ పెల్లి గ్రామానికి చెందిన 25మంది ఆంజనేయ స్వామి మాలధారణ స్వామి లు చిన్న పెద్ద ఏప్రిల్ 2 గురువారం నాడు జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు మహా పాదయాత్ర చేస్తున్నారు.డిజె భజన పాటలతో, కీర్తనలతో, దైవ నామస్మరణ చేస్తూ పాదయాత్రగా సాగుతున్నారు.ఈ పాదయాత్రలో మాలావత్ వెంకటేష్ ,రేణు సంజయ్ కుమార్, లక్మణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు మండలాలలోడిగ్రీ అధ్యాపకుల ఇంటింటి ప్రచారం



**గంభీరావుపేట ఏప్రిల్ 01 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి పర్యవేక్షణలో అధ్యాపకులు గంభీరావుపేట,మాచారెడ్డి,ముస్తాబాద్ మండలాల్లోని పలు గ్రామాలలో ఇంటర్ పూర్తయిన విద్యార్థుల దగ్గరికి అధ్యాపకులు బృందాలుగా వెళ్లి కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను గురించి వివరించడం జరిగింది. కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో పిల్లలకు జరుగుతున్న సాఫ్ట్ స్కిల్స్, నాస్,ఆధ్వర్యంలో జరిగిన క్యాంప్స్ గురించి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బాలికలకు కుట్లు అల్లికల గురించి, క్యాంపస్ ప్లేస్మెంట్స్,స్టూడెంట్స్ ఫీల్డ్ ట్రిప్స్, జిజ్ఞాసా స్టడీ ప్రాజెక్ట్స్, కంప్యూటర్,ఫిజిక్స్,కెమిస్ట్రీ బాటని, జువాలజీ లాబ్స్ సౌకర్యాల గురించి అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు.అంతేకాకుండా విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సెస్ ని కూడా వివిధ విభాగాల అధ్యాపకులు అందిస్తున్న విషయాన్ని కూడా తెలిపారు. దూర ప్రాంతం నుంచి వచ్చే అమ్మాయిల కొరకు హాస్టల్ వసతి ఉందని తెలిపారు.కళాశాలలో విద్యార్థుల కోసం ఒక లైబ్రరీ, మంచి ప్లే గ్రౌండ్ ఉందని కూడా తెలిపారు.. ఈ విధంగా అన్నీ వసతులు సౌకర్యాలు ఉన్న ఒక మంచి గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎన్నుకొని దోస్త్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి తెలిపారు వీరి వెంట అధ్యాపక బృందం ఉన్నారు,

## పిట్లంలో "అరైవ్ అలైవ్"అవగాహన కార్యక్రమం
### ఎస్ఐ వెంకట్ రావు



**పిట్లం ఏప్రిల్ 01(జనం సాక్షి)**రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పిట్లం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాన్ని ఎస్ ఐ వెంకట్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ పలు కీలక సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని రక్షణాత్మక డ్రైవింగ్ పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. అతివేగం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్ల డ్రైవింగ్ నిషేధమని తెలిపారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని హెల్మెట్, సీట్ బెల్ట్, ధరించాలని డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకాన్ని నివారించాలని సూచించారు. అందరూ ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తూ తమతోపాటు ఇతరుల ప్రాణాలు కూడా కాపాడాలని పోలీసులు పిలుపునిచ్చారు.

## బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి - బడ్జెట్‌పై బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 1 ( జనం సాక్షి )**కరీంనగర్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం అనంతరం బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై తీవ్ర విమర్శలు చేశారు. మేయర్ పదవి ఇస్తే కేంద్ర నిధులు తీసుకువచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన బండి సంజయ్, బడ్జెట్‌లో ఆ నిధులను ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. ప్రత్యేక అధికారుల పాలనలో రూపొందించిన బడ్జెట్‌ను కాపీ చేసి పెట్టారని ఆరోపించారు.బడ్జెట్‌లో ఆదాయ వనరులపై స్పష్టత లేదని, పండుగల ఖర్చులు తగ్గించి అవసరం లేని ఉద్యోగులు, వాహనాల ఖర్చులు తగ్గించాలని సూచించారు. 18 వేల ఇండ్లపై పెంచిన ప్రాపర్టీ ట్యాక్స్ తగ్గించాలని, ప్రజలపై పన్నుల భారం వేయొద్దని డిమాండ్ చేశారు.అక్రమ కట్టడాల పేరుతో ప్రజలను భయపెడుతున్నారని, కాంగ్రెస్–బీజేపీ కమిషన్ల కోసం నోటీసులు ఇస్తున్నారని విమర్శించారు. డంప్ యార్డ్, నగర అభివృద్ధిపై హామీలు నెరవేర్చలేకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కచ్చు రవి, గడ్డం చందు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# భగవద్గీత పోటీలో రిశ్వీక్‌కు ద్వితీయ స్థానం

### బహుమతి అందించిన ఇస్కాన్ ప్రతినిధులు.



**గోదావరిఖని, జనంసాక్షి :**అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ ఇటీవల నిర్వహించిన ప్రపంచ స్థాయి 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థి రాకం రిశ్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి ప్రశంసలందుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. గత ఫిబ్రవరి 3న ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్' పోటీలో జిల్లా వ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా.. ఈ పరీక్షలో 95 శాతం కంటే అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జూమ్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించి జిల్లా స్థాయి ప్రతిభావంతులను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని తిలక్ నగర్‌కు చెందిన రాకం కిరణ్–శ్వేత దంపతుల కుమారుడు, కృష్ణవేణి స్కూల్స్‌లో 8వ తరగతి చదువుతున్న రాకం రిశ్విక్ జిల్లా స్థాయి సెకండ్ టాపర్‌గా నిలిచి తన ప్రతిభను చాటాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఇస్కాన్ సంస్థ ప్రతినిధి ప్రేమ్ రాజ్ చైతన్య, రిశ్విక్‌కు బహుమతిగా సైకిల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. భగవద్గీత, భారతీయ సంస్కృతి గొప్ప తనాన్ని భావి తరాలకు తెలిపేందుకు తాము నిర్వహిస్తున్న ఈ పోటీలో రిశ్విక్ అసమాన ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పోటీలో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గోదావరిఖనికి మంచి పేరు తీసుకొచ్చిన రిశ్విక్‌ను అభినందించారు. విద్యార్థి విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. రిశ్విక్ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, క్యాంపస్ ప్రిన్సిపాల్, రిష్విక్ నాన్న కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం తో ఆదర్శంగా నిలిచిన ధర్మారావుపేట గ్రామం

### తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ధర్మరావుపేట గ్రామంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు,యువజన సంఘాల సహకారంతో నిర్వహించిన రక్తదాన శిఖరం విజయవంతం కావడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేశారు.47 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత సామల సంతోష్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.ఈ రక్తదాన శిబిరంలో 51 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ లు,యువ పాలకవర్గం తలసేమియా వ్యాధి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కామారెడ్డి జిల్లాకే ఆదర్శంగా నిలవడం జరిగిందని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ చిన్నారులకు ప్రతి 15



రోజులకు రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్ లు,టిఫిన్ బాక్స్ లను అందజేసిన దాతలు కమ్మరి ప్రవీణ్,దోమకొండ శ్రీనివాస్,మందుల రామచంద్రం లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకన్న,ఎల్లంకి సుదర్శన్,నంగునూరి కాశీనాథం గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

## న్యాయవాదుల సమస్యలపై స్పందిస్తా
### అధ్యక్షులు పిట్టల మనోహర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనంసాక్షి)** న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని వేములవాడ నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల మనోహర్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీని బుధవారం బార్ హాల్లో ఎన్నికల అధికారి తిరుమల్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ,వృత్తి సంబంధిత ఇబ్బందుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు.కోర్టు వసతుల అభివృద్ధి,యువ న్యాయవాదులకు ప్రోత్సాహం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.అన్ని వర్గాల న్యాయవాదులను కలుపుకొని ముందుకు సాగుతూ, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల బాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, లైబ్రరీ సెక్రెటరీ మొగిలి సుజాత, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి వంగల కర్ణ, కోశాధికారి జెట్టి శేఖర్, మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసీ సభ్యులు నామాల రాజశేఖర్ రెడ్డి, వేముల సుధాకర్ రెడ్డి, మారు ముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసి సభ్యులు ఉల్లెందుల అనిల్, ఒద్యారపు అనిల్ కుమార్, వడ్లకొండ శ్రీకాంత్, బూర సరిత, న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డుల అదనపు చార్జీలు నియంత్రించాలి




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 1( జనం సాక్షి)** 1 లేదా 2 నెలల వాయిదాలు కట్టడం లేట్ అయితే బ్యాంకులు వాటికి చక్రవడ్డీ,భూచక్రవడ్డీ,విష్ణుచక్రవడ్డీ వేస్తున్నారు అన్యాయంగా వినియోగదారులు వేల రూపాయలు దండుకుంటున్నారు. దీనిని నియంత్రించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అదుపులో పెట్టి 2% లేదా3% వడ్డీ వేసే విధంగా చర్యలు తీసుకోవాలి అని కరీంనగర్ భారతీయుడు కోట శ్యామ్ కుమార్ యూనియన్ బ్యాంక్ ముందు ఫ్లకార్డుతో నిరసన చేస్తూ బ్యాంకులను సూటిగా ప్రశ్నించారు.

# యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యం

○ ఈనెల 15న పెద్దపల్లిలో అసెంబ్లీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

○ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నరేష్




**పెద్దపల్లి,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** యువజన కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం బొంకూరి అవినాష్‌తోపాటు యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి అసెంబ్లీ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి త్వరలోనే గ్రామ, మండల, అసెంబ్లీ కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును కోరినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యువతను వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు మత్తు వదలండి – మైదానంలోకి రండి అనే నినాదంతో ఈనెల 15న పెద్దపల్లి ప్రభుత్వ కళాశాల మైదానంలో అసెంబ్లీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలోని క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుబ్, కార్యదర్శులు అభినయ్ గౌడ్, కొడపత్రి మధుకర్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు, సిరిసెటి రాహుల్, ఒర్రె అజయ్ యాదవ్, దేవేందర్ రెడ్డి, నాయకులు అరగొండ రాజ్ కుమార్, వెలిశాల రాకేష్, రాకేష్ యాదవ్, గుర్రాల వాసు, స్వామి రాజ్ యాదవ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

### గాయత్రి డిగ్రీ - పీజీ కళాశాల విద్యార్థుల

# ఫేర్ వెల్ డే సంబరాలు

○ ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ

○ విద్యార్థులకు పలు సందేశాలు ఇచ్చారు



**పెద్దపల్లి,ఏప్రిల్01(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లోగాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమలోని నైపుణ్యాలను గుర్తించి రాణించాలని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, కష్టపడితే ఏదైనా సాధించగలమని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, కన్నవారి కలలను నెరవేర్చి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని పలు సందేశాలు ఇచ్చారు.గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు.ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు పెద్దపల్లి ఏ సి పి గజ్జి కృష్ణ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 6000 డెస్క్ బెంచీలు పంపిణీకి సిద్ధం చేయిస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనంసాక్షి)**

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో కెపి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ సారధ్యంలో కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం 6000 డెస్క్ బెంచీలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల,కెజిబివి బాలికల పాఠశాలలో, విద్యార్థుల సంఖ్య పెరగాలనే ఉద్దేశంతో గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు కెపి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 18.000 మంది విద్యార్థిని విద్యార్థుల కోసం సుమారు 4 కోట్ల రూపాయల వ్యయం 6000 డ్యూయల్ డెస్క్ లు పంపిణీకి సిద్ధం చేశారని, ఈ నెల 4వ తేదీ నుండి విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్వయంగా పాఠశాలకు అందించడం జరుగుతుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## కొండగట్టు పాదయాత్రలో ప్రమాదం

**ఐదుగురు స్వాములకు గాయాలు**

**రాయికల్ జనం సాక్షి:** కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్న ఖానాపూర్ మండలం సత్తెనపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారణ స్వాములకు రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి ప్రమాదం చోటుచేసుకుంది.టీఎస్ 21 టీ 3577 నంబర్ గల ఆటో రాయికల్ వైపు వస్తుండగా,జగిత్యాల వైపు నడుచుకుంటూ వెళ్తున్న స్వాములను ఢీకొట్టినట్లు సమాచారం.ఈ ఘటనలో ఐదుగురు స్వాములకు స్వల్ప గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న ఎస్ఐ సీహెచ్ సుధీర్ రావు,పోలీసు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను జగిత్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ప్రస్తుతం గాయపడిన వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



## పేకాట స్థావరంగా పిప్రి సొసైటీ గోదాము

**ఆర్మూర్, ఏప్రిల్ 1(జనంసాక్షి):** ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో రైతులకు సద్వినియోగం కావలసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గోదాము కాస్త పేకాట స్థావరంగా మారింది.ప్యాక్స్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అమ్మకం,వారి ధాన్యం సేకరణ ఇతర సేవలకు వినియోగించాల్సిన గోదాములు ఆయా సొసైటీ సెక్రెటరీ పనితీరు ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.సొసైటీ గోదాంను పర్యవేక్షిస్తూ కాపాడాల్సిన సెక్రటరీ అంత బహిరంగంగానే పేకాట ఆడుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవు.గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న సొసైటీ సెక్రటరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించిన ఆస్తులను కాపాడలేక పోతున్నాడని అపవాదు మూటకట్టుకుంటున్నాడు.సొసైటీకి సంబంధించిన ఆస్తుల వివరాలు కూడా పూర్తిగా వెల్లడించలేక పోతున్నారని ఆయా ప్రాంత రైతులు,ప్రజలు గుసగుసలాడు తున్నారు. లక్షల వ్యయంతో నిర్మించిన సొసైటీ గోదాముకు తాళం వేసి రక్షించుకోలేని స్థితిలో ఉన్నట్టు వినికిడి.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న వాటిపై ఉన్నతాధి కారులు, పోలీసులు జర నజర్ వేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

**సెక్రటరీ విధులు నిర్వహిస్తున్నారా..?**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రోజువారీ వ్యవహారాలను, బ్యాంకింగ్ కార్యకలాపాలను,ధాన్యం సేకరణలో, వసూళ్లలో సొసైటీ సెక్రెటరీలదే ప్రధాన పాత్ర ఉంటుంది.ఆఫీస్ సిబ్బంది పనుల నిర్వహణను పర్యవేక్షించాల్సిన సెక్రెటరీ తూతూ మంత్రంగా తన విధులను నిర్వహిస్తున్నట్లు కనబడుతుంది. సొసైటీ పాలకవర్గం లేకపోవడంతో ఇష్టానుసారంగా వారి విధులను నిర్వహిస్తూ,సమయపాలన పాటించడం లేదు రోజువారి అటెండెన్స్ రిజిస్టర్ లో విధులకు హాజరుకాకున్నా అటెండెన్స్ వేసుకుంటున్నారు. ఏదో ఒక సాకుతో వారి సొంత పనులను చక్కబెట్టుకుంటున్నారని సమాచారం.సొసైటీలో సైతం జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు బయోమెట్రిక్ విధానాన్ని తెచ్చి సెక్రటరీ ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## నేడు ప్రతి గ్రామంలో విధిగా గ్రామసభను నిర్వహించాలి

## ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ సౌమ్య



**మంథని, ( జనంసాక్షి ) :** 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం ప్రతి గ్రామ పంచాయతీ లో విధిగా గ్రామసభలు నిర్వహించాలని కమాన్ పూర్ ఇంచార్జి ఎంపీడీవో, ఎంపీఓ సౌమ్య పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ లో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కారోబార్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గ్రామసభలలో రైతు భరోసా, రైతు భీమా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి గృహజ్యోతి, సన్న రకం బియ్యం పంపిణీ, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, లబ్ధిదారుల వివరములు, ఇందిరా మహిళా శక్తి క్రింద స్వశక్తి గ్రూపుల బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు మొదలగు పథకముల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే రాబోవు కాలంలో ప్రభుత్వము ప్రవేశపెట్టు వివిధ రకముల సంక్షేమ పథకముల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఇట్టి గ్రామ సభలను విజయవంతం చేసేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఐకెపి ఎపిఎం పద్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధు, గ్రిడ్ ఏఈ నిత్య, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో..బాధిత కుటుంబాలను పరామర్శించిన బోధన్ పోలీసులు



**బోధన్, ఏప్రిల్ 1 ( జనంసాక్షి ) :** ప్రజా పాలనలో భాగంగా జిల్లా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు బుధవారం బోధన ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యాన్ని అందించారు. ఈ మేరకు బోధన్ మండలం కల్దుర్కి గ్రామానికి చెందిన వట్టెం పవన్ అలాగే బిక్నెల్లి గ్రామానికి చెందిన బగారే మహాదేవ్ కుటుంబాలను బోధన్ ఏసిపి శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్ బాబు, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, కల్దుర్కి సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, ప్రకాష్ పటేల్, బిక్నెల్లి సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం వల్ల కలిగే లాభాలు, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత వివరించడంతో పాటు మనోధైర్యంతో ముందుకు సాగాలని భరోసా కల్పించారు.

# సమాన హక్కులతో జీవించే సమాజ నిర్మాణం మన అందరి బాధ్యత: బక్కి వెంకటయ్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనంసాక్షి)**
కుల వివక్ష నిర్మూలనకు దిశగా,నరసన్నపల్లి గ్రామంలో బుధవారం సమగ్ర సామాజిక సమానత్వ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని దళితులకు అన్ని దేవాలయాలలో ప్రవేశం కల్పించడం, సహపంక్తి భోజనాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఈ సందర్భంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ విక్టర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ రవి, డీటీడీవో సౌజన్య, తహసిల్దార్ హిమబిందు, ఇతర సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వాన్ని ప్రతిపాదించిందని, సమాజంలో కులాల ఆధారంగా ఉన్న వివక్షలు, విభేదాలు పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించే సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతున్న కుల వివక్షను నిర్మూలించడానికి ప్రభుత్వం, అధికారులు ,ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాలయాలు, సామాజిక కార్యక్రమాలు, పండుగలు వంటి అన్ని వేదికలలో ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.కుల వివక్ష లేదా దళితులపై ఏ విధమైన అన్యాయం జరిగినా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమానత్వం, సామాజిక న్యాయం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో సామాజిక ఐక్యత పెంపొందించు కోవాలని, అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, అధికారులు, ప్రజలు కలిసి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలోకి అన్ని వర్గాల ప్రజలు కలిసి ప్రవేశించడం ద్వారా సామాజిక సమానత్వానికి ప్రాతినిధ్యం వహించారు.అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించడం ద్వారా కుల వివక్షకు వ్యతిరేకంగా బలమైన సందేశం పంపించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించింది. కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో, గ్రామ దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# బోయిన్ పేట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి కి ముదిరాజ్ కులస్థుల ఆత్మీయ సన్మానం

**మంథని, ( జనంసాక్షి ) :**
ఇటీవల జరిగిన పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తు మీద పోటీ చేసి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థుల మీద ఒంటరి పోరాటం చేసి పెద్దపల్లి జిల్లా లోనే రికార్డ్ స్థాయిలో అత్యంత భారీ మెజారిటీ గెలుపొందిన 6 వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి ని బుధవారం బోయిన్ పేట్ కు చెందిన ముదిరాజ్ కుల పెద్దమనుషుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి మాట్లాడుతూ.. బోయిన్ పేట్ అభివృద్ధి కి నిరంతరం కృషిచేస్తానని, ఇంతటి ఘన విజయాన్ని అందించిన బోయిన్ పేట్ 6 వార్డ్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పేట్ ముదిరాజ్ కుల పెద్దమనుషులు, మహిళలు, ముదిరాజ్ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి
### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్

**మంథని, ( జనంసాక్షి ) :**



కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను నిరసిస్తూ సిఐటియు ఇతర కార్మిక సంఘాలు ఇచ్చిన బ్లాక్ డే పిలుపులో భాగంగా బుధవారం మంథనిలో సిఐటియు ఆధ్వర్యంలో ప్లకార్డ్ లు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మంద బలంతో పార్లమెంట్ లో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఏప్రిల్ 1 నుంచి అమలు చేయడానికి రంగం సిద్ధం చేసుకుందని అన్నారు. లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులు బానిసత్వంలోకి నెట్టివేయబడతారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చి కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమింప చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ ల పై అసెంబ్లీ చర్చించి లేబర్ కోడ్ ల ను రాష్ట్రంలో అమలు చేయమని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు అభ్యుదయవాదులు గళం విప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేష్,సింగారపు గట్టయ్య, రాజయ్య, పోచమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలపై ప్రత్యేక సమావేశం

**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 01 (జనంసాక్షి):**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల సిబ్బందితో అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామసభలు, సెన్సెస్ 2027, ఉపాధి హామీ పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, డిప్యూటీ తహశీల్దార్ రవికాంత్, గ్రామ పాలన అధికారులు, ఐకేపీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల జీవితాలు రోడ్డు పాలు

❑మంత్రులు ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు.? ❑తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత.,

❑రైతులను రాజు చేసిన ఘనత కెసిఆర్ ది అయితే... రైతులను ద్రోహం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది.,



**మల్లాపూర్, ఏప్రిల్ 01 (జనంసాక్షి)**
మల్లాపూర్ మండల కేంద్రంలో మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంపై జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశానుసారం రైతులు మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసిన జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను రోడ్డుపై తీసుకు వచ్చిన దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల జీవితాలు రోడ్డుపాలు చేశాడు అని మొక్కజొన్న పంట చేతికొచ్చి నెలలు పూర్తి అయిందని ఇంకా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ఈ కాంగ్రెస్ పాలన అసమర్థతకు అద్దం పడుతుం దని, అకాల వర్షాలు, ఈదురు గాలులతో సగం వరకు పంట నష్టపోయిందని మిగతా సగం పంట చేతికొచ్చేసరికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక మరియు మద్దతు ధర లేక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడు తుందని అన్నారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా కన్నెర్ర చేసిందని వివరించారు. సమస్యలకు పరిష్కారంగా ఉండాల్సిన అసెంబ్లీని వాయిదా వేసి మంత్రులు ఎమ్మెల్యేలు కలిసి ఆటల పోటీలు ఆడుతు, ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. రైతుల ఒకపక్క కన్నీళ్లు పెట్టుకుంటే అసెంబ్లీలో చర్చ లేకుండా ఆటల పోటీలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. మెస్సీ ని తీసుకొచ్చి నీ కోసం నీ మనవడి సంతోషం కోసం కోట్ల రూపా యలు ఖర్చు చేశావు కానీ రైతుల మొక్కలు కొనుగోలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ హయాంలో రైతు ఎక్కడ కోరుకుంటే అక్కడ కొనుగోలు కేంద్రాలకు అనుమతి ఇచ్చి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించిన ఘనత కెసిఆర్ కు చెందుతుందని అన్నారు. టిఆర్ఎస్ హయాంలో రైతును రాజు చేసిన ఘనత కేసిఆర్దని రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.మీ మేనిఫెస్టో ప్రకారం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వడం లేదు చివరి గింజ వరకు కొని ప్రతి గింజకు బోనస్ ఇస్తా అన్నావ్ ఎందుకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో పంట నష్టం పై గానీ కొనుగోలు కేంద్రాలపై ఒక సమీక్ష సమావేశం ఎందుకు నిర్వహించలేదు.ఈ ప్రభుత్వంలో ఏం సాధించారని ఆటలు పోటీలు నిర్వహిస్తున్నారని అసెంబ్లీలో రైతులపై మరియు పంట కొనుగోలు లపై ఏం చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి సాంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాటిపెల్లి ఆదిరెడ్డి, బొడ్డు రాజేష్, ముద్దం శరత్, దళిత్ రాజ్, ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సౌకర్యాల కల్పన మాది

## - సహకరించాల్సిన భాధ్యత మీది.. - రామగుండం మేయర్ మహంకాళి స్వామి..

గోదావరిఖని, జనంసాక్షి :
నగర పాలక సంస్థ తరపున ప్రజలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తామని,ప్రజలు కూడా తమ వంతు భాధ్యతగా చెత్త బయట పడవేయకుండా నగరపాలక సంస్థకు సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. వార్డు బాటలో భాగంగా బుధవారం రామగుండం నగర పాలక సంస్థ మూడవ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ , వినాయక నగర్, దొడ్డి కొమురయ్య నగర్ , శ్రీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ వడ్లూరి రవి , అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. కార్పొరేటర్ తో పాటు స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ అధికారులు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి జి సి బి , చైన్ జి సి బి , బాబ్ కాట్ యంత్రాలతో పెద్ద మురుగు నీటి కాలువలో పూడిక తొలగించారు. మేయర్ కాలువ గట్టు పై నుండి అధికారులకు ,సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. పని పూర్తయిన తరువాతనే అక్కడి నుండి వెళ్లాలని పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నగర పాలక సంస్థ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ , ట్రాన్స్ కో తదితర ప్రభుత్వ విభాగాల అధికారులతో కలిసి వాడ వాడలా తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. తమ ఇంటి ముందు వీధి దీపాలు వెలగడం లేదని చెప్పిన వెంటనే అప్పటికప్పుడే అక్కడిక్కడే వీధి దీపాలు పెట్టించారు. సుమారు 10 వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు. తమ డివిజన్ కు మంచి నీళ్ళు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయగా వెంటనే చర్య తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఇండ్ల మీద వేలాడుతున్న కరెంట్ తీగలను సవరించాలని ట్రాన్స్ కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి పనులు నిర్వహించడంలో అధికారులకు సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. స్థానికంగా ఉన్న హోటళ్ల నిర్వాహకులు కాలువల్లో చెత్త పడవేస్తున్నారని ఫిర్యాదు చేయగా తక్షణమే వారికి నోటీసులు అందజేసి జరిమానా విధించాలని ఆదేశించారు. రోడ్ల మీద , కాలువల్లో చెత్త వేసినా వాటిని ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాగా తమ డివిజన్ లో పర్యటిస్తున్న సంధర్భంగా కాలనీ వాసులు ఆయనకు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాలు , బొకే లకు బదులుగా నోటు పుస్తకాలు , విద్యార్థులకు ఉపకరించే వస్తువులను అందజేయడంతో వారిని ఆయన అభినందించారు. స్థానిక కార్పొరేటర్ వడ్లూరి రవి , స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు , ప్రశాంత్ నగర్ పెద్ద మనుషులు , శ్రీ నగర్ కాలనీ వైభవ్ టవర్స్ తరపున వెంకట్రావ్ , కాలనీ వాసులు భూపెల్లి శ్రీనివాస్ రావు , శ్రీ నగర వెల్ఫేర్ అసిసియేషన్ తరపున ప్రభాకర్ రావు, మాజీ ఆర్ పి త్రివేణి , కె వి ఆర్ వెజిటేబుల్స్ తరపున పది లాంగ్ నోట్ పుస్తకాలు వేర్వేరుగా అందజేయగా వినాయక నగర్ కాలనీ వాసుల తరపున నరేందర్ కలర్ చాక్ పీసులు మేయర్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ పి వి రామన్ , డి ఇ ఇ లు అఫ్తాబ్, జగదీష్ , షాభాజ్ , ఎ ఇ లు జమీల్, మీర్, మనోజ్ , చంద్ర మౌళి , రాంజీ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు మౌనిక , కిషోర్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.





# సీఐటీయూలో చేరిన వావిలాల గ్రామ భవన నిర్మాణ కార్మికులు

**జమ్మికుంట, ఏప్రిల్ 01 (జనంసాక్షి):**
జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు బుధవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి కదిరే రమేష్,ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో సిఐటియులో చేరారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను బలహీనం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలన్నారు.లేబర్ కోడ్స్ అమలు ద్వారా భవన నిర్మాణ కార్మికుల మూడు చట్టాలను రద్దు చేసి సోషల్ సెక్యూరిటీ కోడ్ లో చేర్చడం వల్ల వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికులకు చెందకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు, సిఎస్సి హెల్త్ ఏజెన్సీ లాంటి సంస్థలకు అప్పగించి వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ గుర్తింపు లేకుండా చేశారన్నారు.మన తెలంగాణలోనే సిఎస్సి హెల్త్ ఏజెన్సీ రూ.50 వేల కోట్లు,రెండు ఇన్సూరెన్స్ సంస్థలకు 443 కోట్లు దారి మళ్ళించారన్నారు. అలాగే సెస్ యాక్ట్ ప్రకారం దేశంలో ఎక్కడా ఏలాంటి నిర్మాణం జరిగిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో నిధులు 1% చొప్పున వెల్ఫేర్ బోర్డుకు జమ అయ్యేదన్నారు.ఈ కోడ్ల వల్ల పెద్ద పెద్ద కన్స్ట్రక్షన్ కంపెనీలకు, బిల్డర్లకు, కార్పొరేట్ సంస్థలకు సెస్ నిధులు కట్టవలసిన అవసరం లేదని లేబర్ కోడ్ లో స్పష్టంగా తెలియజేయడం జరిగిందన్నారు. దీనివలన వెల్ఫేర్ బోర్డు పూర్తిగా నిర్వీర్యమై భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వివిధ సంక్షేమ పథకాలు రాకుండా పోతాయన్నారు.అందుకని ఈ వెల్ఫేర్ బోర్డు సాధన కోసం గ్రామ,గ్రామాన భవన నిర్మాణ కార్మికులను ఐక్యం చేస్తూ లేబర్ కోడ్స్ ల రద్దు కోసం క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ ఆథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి రావుల ఎల్లయ్య, జమ్మికుంట నాయకులు ఆనంద్,వావిలాల గ్రామ అధ్యక్షులు రాజయ్య, ఎగిత రమేశ్,బోయినీ సమ్మయ్య,కలకోట రాజు,కలకోట రాజు,కలకోట సమ్మయ్య,పుల్లూరు దేవయ్య, కలకోట కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాయిలు ఆత్మరక్షణకై కరాటే నేర్చుకోవాలి

**కరాటేలో వివిధ స్థాయి బెల్ట్ లను సాధించిన సిద్ధార్థ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు**

**ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ డిప్యూటీ కమిషనర్ వెంకట రమణ..**

**కరాటేలో వివిధ బెల్ట్ లను సాధించిన విద్యార్థులను అభినందించిన సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :**
బుధవారం రోజు స్థానిక భగత్నగర్లోని సిద్దార్థ విద్యాసంస్థ లో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో సుమారు 120 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమి కరీంనగర్ ఆధ్వర్యంలో కరాటేలోని వివిధ స్థాయి బెల్లను సాధించారు. 12 మంది విద్యార్థులు బ్రౌన్ బెల్ట్ సాధించారు. ఇద్దరు విద్యార్థులు టి.శివప్రియ, ఎస్.రిషిక్ బ్లాక్ బెల్ట్ ఒకటవ డిగ్రీ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకట రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మాయిలకు ఆత్మరక్షణకై కరాటే నేర్చుకోవాలని సూచించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతో పాటు శారీరక, మానసిక దృఢత్వానికి, ఆత్మరక్షణ కొరకై కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ బెల్ట్ లను సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకట రమణ, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, కరాటే మాస్టర్ పుల్లూరి శ్రీనివాస్, ఇతర విద్యార్థులు పాల్గొని, వివిధ బెల్ట్ లను సాధించిన విద్యార్థులను అభినందించారు.

## కంఫర్ట్ పాఠశాలలో
# కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

మంథని, ( జనంసాక్షి ) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో బి.ఎం.ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్నకొండ వినయ్ కుమార్ సౌమ్య మాట్లాడుతూ.. ఆత్మరక్షణకు నైపుణ్యాల వికాసానికి కరాటే శిక్షణ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొట్టే ప్రసాద్, గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ పాల్గొని వారు అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ గ్రేడింగ్ టెస్ట్ లో సుమారు పదిహేను మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రమశిక్షణతో చేసిన ప్రదర్శనల ద్వారా విద్యార్థులు ఎల్లో బెల్టులు సాధించి గురువుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్ గా వరంగల్ జిల్లా నుంచి బి .ఎం. ఆర్ కరాటే ఫౌండర్ బండారి సంతోష్ హాజరై విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్, కోచులు శశి కిరణ్, వినయ్, రామ్ చరణ్ పాల్గొన్నారు. బెల్టులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలిపారు.



## 60 డివిజన్లలో ఏకకాలంలో వార్డు సభలు..

### రామగుండం కమిషనర్ (అదనపు) కలెక్టర్ అరుణశ్రీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఏప్రిల్ 2, 2026 గురువారం ఉదయం 10 గంటలకు 60 డివిజన్లలో ఏక కాలంలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ప్రభుత్వ పథకాలు , వార్డు సమస్యలు గుర్తించి వాటి పరిష్కారాలపై చర్చించడం లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు , ఇతర ప్రజా ప్రతినిధులు , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఈ సభలో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు , గృహ జ్యోతి , చేయూత ఫించన్లు , షాదీ ముబారక్ , కొత్త రేషన్ కార్డులు తదితర ప్రభుత్వ పథకాలపై చర్చ ఉంటుందని అన్నారు. కావున ప్రజలు, లబ్ది దారులు వార్డు సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కాగా వార్డు సభ నిర్వహణకు సంబందించి మున్సిపల్ అధికారులు , సిబ్బంది తో నగర పాలక సంస్థ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహినీచారు. సభ సజావుగా జరగడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విస్తృత ప్రచారం నిర్వహించి సభలో ప్రజలు. లబ్దిదారులు పాల్గొనేలా చూడాలని అన్నారు. నగర పాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు , కొత్త పథకాల గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ . పి వి రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 4 లెబర్ కోడ్స్ ఉపసంహరించేంతవరకు పోరాడుదాం

## ❑ తాండ్ర అంజయ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** బుధవారం బ్లాక్ డే సందర్భంగా సుల్తానాబాద్ మండలం రైస్ మిల్ కెనాల్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నల్ల జండాలు,బ్యాడ్జీలతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి. తాండ్ర అంజయ్య మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమానులకు బానిసలు గా మార్చే 4 లేబర్ కోడ్స్ ను ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయడానికి ఆదేశాలు ఇచ్చిందని,ఈ దుర్మార్గమైన లేబర్ కోడ్స్ ను వెంటనే ఉపసమరించుకోవాలని, అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఈ లేబర్ కోడ్స్ ను అమలు చేయమని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ ను రద్దు చేయమని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అనేకసార్లు సమ్మెలు నిర్వహించినా, వీటిని పెడ,చెవిని పెట్టి నిరంకుశంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుకు ఆదేశాలు ఇచ్చిందని, దీన్ని ఎట్టి పరిస్థితుల్లో కార్మిక వర్గం ప్రతిఘటించాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు,రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం, కార్యదర్శి నౌండ్ల బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు, కల్లేపెల్లి ప్రసాద్, కొల్లూరు తిరుపతి, మంజూర్, ప్రభాకర్, శ్రీశైలం, చొప్పరి రాజు, తిరుపతి, ఓదెలు, బాలకృష్ణ సుధాకర్ రావు,రాము, కిరణ్, రాజు,రాజేశం,రాజు,శీను,రమేష్,సారయ్య, అశోక్, మహేందర్,మురళి,అనిల్,సంతోష్, సంపత్, శ్రీధర్, రవీందర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** మండలంలోని గర్రెపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు విజయ రమణ రావు, ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈజీఎస్, పతకం నిధుల నుండి గర్రెపల్లి గ్రామానికి కేటాయించిన 15 లక్షల రూపాయలతో గీకురు శకుంతల ఇంటి నుండి బిజిలి మల్లేశం ఇంటివరకు సిసి రోడ్డునిర్మాణం పనులను సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ వీరగోని,రమేష్ గౌడ్ ఉపసర్పంచ్ నవీన్ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గర్రెపల్లి గ్రామంలో మట్టి రోడ్డు అనేది లేకుండా అన్ని సిసి రోడ్లు నిర్మాణం చేస్తామన్నారు. గర్రెపల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయితీ గా తీర్చి దిద్దుతానని సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ స్పష్టం చేశారు. గత,కొన్ని ఏండ్లు గా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న వార్డ్ ప్రజలు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్, విజయ రమణారావుకు కృతజ్ఞ తలు తెలిపారు.



# ఉద్యోగులకు మజ్జిగ పాకెట్స్ అందించిన ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి):** సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 సైట్ ఆఫీస్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వేసవికాల తాపాన్ని తగ్గించడానికి చేపట్టే చర్యలలో భాగంగా బుధవారం ఉద్యోగులందరికీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రాజెక్ట్ ఆఫీసర్ పవీణ్ వి ఫాటింగ్ మజ్జిగ ప్యాకేట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వేసవికాల రక్షణ చర్యలలో భాగంగా ఉద్యోగులందరికీ చల్లటి త్రాగు నీరు, ఎయిర్ కూలర్లు, అంబ్రెల్లా, తట్టీలు, రంజన్లు మరియు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా ఈ రోజు నుండి ఉద్యోగులందరి ఆరోగ్యాలని దృష్టిలో ఉంచుకొని వేసవి కాలం ముగిసే వరకు అందరికీ మజ్జిగ పాకెట్స్ , ఓఆర్ఎస్ పాకెట్స్ అందిస్తున్నామని, కనుక ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని నీరు ఎక్కువగా తీసుకుంటూ డీహైడ్రేషన్ సమస్య నుండి విముక్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలరీ మేనేజర్ రావుల పాపయ్య, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్, ప్రొడక్షన్ ఇంచార్జ్ బైరి రమేష్, షిఫ్ట్ ఇంచార్జ్ బోనుకూరు మోహన్, డిజీఎం కిషన్, గుర్తింపు సంఘం ప్రతినిధి డి. తిరుపతి రావు, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి గడ్డం తిరుపతి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సమావేశం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** మండల ప్రజా,పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన రావు అధ్యక్షతన లి'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లి లో సుల్తానాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో జరగబోయే గ్రామ సభలు, వాటి ప్రాముఖ్యత, సెన్సస్ సర్వే అంశాలపై ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు. ఇట్టి గ్రామసభలలో గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వాటి వివరాలు ప్రజలకు తెలియజేయడము తో పాటు, గ్రామాలలో ఉన్న అవసరాలపై కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం మొదలగు వాటిపై చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. గ్రామ సభల నిర్వహణ జన గణన సర్వేలో పాటించవలసిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక తహసిల్దార్ బషీరుద్దీన్ మండల విద్యాధికారి రాజయ్య మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# మెగా స్టార్ చిరంజీవి స్ఫూర్తి తో, 50 వ సారి రక్త దానం

## - చిరంజీవి మీద అభిమానం చాటుకున్న వరికీల్ల దినేష్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** మండలంలోని, చిన్న బొంకూరు గ్రామానికి చెందిన,సోషల్ ఆక్టివిస్ట్ మెగా స్టార్ చిరంజీవి అభిమాని వరికీల్ల దినేష్ ముక్తా కరీంనగర్లోని సుమన్ గ్యాస్ట్రో లివర్ ప్రవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న, కనకయ్య, నాంపల్లి గ్రామస్తులకు, లివర్ నిమిత్తం అత్యవసర సమయములో తన బి పాజిటివ్,బ్లడ్ 50వ సారి దానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ రక్త దాన కార్యక్రమం లో సోషల్ ఆక్టివేటిస్ ప్రముఖ రక్తదాత గాలిపెల్లి కుమార్ పాల్గొని దినేష్ ను అభినందించారు. గత 24 సంవత్సరాలు గా, అత్యవసర సమయం లో రక్త దానం చేసి విలువైన ప్రాణాలను కాపాడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని,దినేష్ హర్షం వ్యక్తం చేశారు. అంతే కాకుండా, ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు పెళ్లిరోజు వివిధ శుభకార్యాల రోజు లలో రక్తదానంచేసి విలువైన ప్రాణాలను కాపాడాలని దినేష్ కోరారు.

# గ్రామీణ ఆరోగ్య పోషకాహార దినోత్సవం

**ఎలిగేడు,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** గ్రామీణ ఆరోగ్య పోషకాహార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలిగేడు మండలం లోని మూడవ అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వహించిన సమావేశంలో ముందుగా కేంద్రంలోని పిల్లల బరువు, ఎత్తు పరిశీలించారు. అనంతరం వారికి బాలామృతం,కోడిగుడ్లు అందజేసి వారితో కొంత సమయం గడిపారు. అంగన్వాడీ కేంద్రంలో రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీ లకు ప్రభుత్వం అందించే ప్రతీ ఒక్కటి సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ సరోజన,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కరెన్సీ నోట్లు పై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

## భీమా కోరేగావ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఇరికి మహేష్




యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) : భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని భీమా కోరేగావ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఇరికి మహేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 01 ఏప్రిల్ 1935 నా రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐ ఏర్పాటు చేసి సరిగా 91 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా "రూపాయి సమస్య దాని మూలం దాని పరిష్కారం"అనే గ్రంథం ద్వారా రాయల్ కమిషన్ సిఫార్సులను ఆధారంగా ఆనాడు రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐ ఏర్పాటు చేయబడిందన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐ పుట్టుకకు కారణం అయిన అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రణ చేసి ఆయన ఈ దేశం అందరికీ ప్రజలు కోసం చేసిన కృషిని నేటి యువత ముందుకు వచ్చి తెలుసుకోవలసిన అవసరం వుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మామిడిపల్లి సాగర్, బాదె రాజలింగం, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థమే పోలీస్ కార్యాలయాల ఆధునీకరణ: జిల్లా ఎస్పీ

## ఏఎస్పీ, కామారెడ్డి,కార్యాలయంలో నూతన ఛాంబర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనంసాక్షి)** కామారెడ్డి ఏఎస్పీ కార్యాలయంలోని పాత ఛాంబర్‌ను ప్రజల సౌకర్యార్థం మరియు కార్యాలయ అవసరాలకు అనుగుణంగా అన్ని హంగులతో పునరుద్ధరించడం జరిగింది. ఆధునీకరించిన ఈ నూతన ఛాంబర్‌ను బుధవారం జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఐపీఎస్ అధికారికంగా ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు భాదితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవడానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ప్రశాంతమైన మరియు మెరుగైన వాతావరణం ఉండేలా ఈ మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ కార్యాలయాలు ప్రజలకు భరోసా ఇచ్చేలా ఉండాలని, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అధికారుల పనితీరులో మరింత పారదర్శకత, వేగం పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు చేరువగా ఉంటూ వారి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని ఆయన వివరించారు. కార్యాలయ ఆధునీకరణ వల్ల అటు సిబ్బందికి, ఇటు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపు ఎస్పీ కే. నరసింహా రెడ్డి, కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సిఐలు, ఎస్ఐలు మరియు



కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








## ఆర్మూర్ మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఎన్నిక

**ఆర్మూర్, ఏప్రిల్ 1(జనంసాక్షి):** ఆర్మూర్ మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భరత్ చంద్ర మల్లయ్య,సెక్రెటరీగా విద్య ప్రవీణ్,ట్రెసారార్ స్కాలర్స్ వేణు బుధవారం ఎన్నికైనారు.ట్రస్మా రాష్ట్ర కార్యదర్శులు కాంతి గంగారెడ్డి, మానస గణేష్,ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీ భాషిత సుందర్ ఆధ్వర్యం లో ఎన్నికలను నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా ఆర్మూర్ మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు భరత్ చంద్ర మల్లయ్య మాట్లాడుతూ మాపై నమ్మకంతో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రైవేట్ స్కూల్ రాష్ట్ర కార్యదర్శు లకు, జిల్లా అధ్యక్షులకు,ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలలో నలంద స్కూల్ ప్రసాద్,సాగర్,లిల్లీపుట్ రామకృష్ణ,జెంటిల్ కిడ్స్ ప్రకాష్, భార్గవి స్కూల్ గోపి,సెయింట్ పాల్ స్కూల్ బబ్లు,శ్రీ హై స్కూల్ మల్లేష్,సిద్ధార్థ హై స్కూల్ గంగారెడ్డి,ప్రజ్ఞ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గోసంబస్తీ అంగన్వాడీ కేంద్రంకు ఉచిత విద్యుత్

**బోధన్, ఏప్రిల్ 1 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం లోని గోసంబస్తీ అంగన్వాడీ కేంద్రంకు ఉచిత విద్యుత్ ను



బుధవారం అందించారు. గ్రామాలలో పట్టణాలలో అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దాంట్లో భాగంగా బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ గోసం బస్తిలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ మీటర్ అమర్చి విద్యుత్ సరఫరాను అందించారు. బోధన్ డివిజన్ లో 129 అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సరఫరా లేని కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కనెక్షన్ ఉచితంగా ఇస్తున్నట్లు డీఈ ముక్త్యార్ తెలిపారు. చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లో మెరుగైన వాతావరణం కల్పించడానికి విద్యుత్ సౌకర్యంను అందిస్తున్నట్లు ఆయన వివరించారు. బోధన్ డివిజన్ లో ఇప్పటివరకు ఎడపల్లి, రెంజల్ మండలంలోని అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ ను అందించడం జరిగిందన్నారు. అలాగే డివిజన్ బోధన్ పట్టణము, బోధన్ మండలం, కోటగిరి, రుద్రూరు మండలాల్లో మీటర్లు అమర్చడం జరుగుతుందన్నారు. దీంతో చిన్నారులకు ఉక్కపోతతో ఉపశమనం లభించనుందన్నారు .ఈ ఉచిత విద్యుత్ కనెక్షన్ ప్రభుత్వ సంత భవనాలలో ఉన్న వాటితో పాటు కిరాయి భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు సైతం ఉచిత విద్యుత్తు మీటర్ కనెక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని బోధన్ డివిజన్ ఇంజనీర్ ఆపరేషన్ మహ్మద్ ముక్తార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ కన్స్ట్రక్షన్ నిజామాబాద్ తోట రాజశేఖర్, ఏఈ ఆపరేషన్ టౌన్ 1 నాయిని కృష్ణ, స్థానిక కౌన్సిలర్ ఈర్నార్ల పోచవ్వ శంకర్, అంగన్వాడి టీచర్ సరోజ, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల పై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలి

- ❑60 రోజుల్లో హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు పనులు పూర్తి చేయాలి..
- ❑జగిత్యాల జిల్లా సంక్షేమ హాస్టల్స్ సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్








**జనం సాక్షి జగిత్యాల జిల్లా క్రైమ్** ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ అధికారులతో మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందులో విద్యార్థులకు డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కాస్మెటిక్ చార్జింగ్ పెంచామని మంత్రి అన్నారు. సంక్షేమ హాస్టల్స్ బిల్లులు పెండింగ్ లో ఉండడం వలన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని భావించి ఇంకా మీదట ఒకటవ తేదీ నుండి 7వ తేదీ లోపు బిల్లును చెల్లించే విధంగా రెవెన్యూ మంత్రితో మాట్లాడినట్లు మంత్రి తెలిపారు. హాస్టళ్లకు సంబంధించి అన్ని బిల్లులు ప్రతినెలా చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నామని మంత్రి వివరించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం మరియు సౌకర్యాలు కోసం జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం వేసవి సెలవులు వస్తున్న నేపథ్యంలో సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు పై కార్యాచరణ తీసుకుని 60 రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్కడ పొరపాటు జరిగిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పని మంత్రి హెచ్చరించారు. సమావేశంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## శారీరక వ్యాయామం తప్పనిసరిగా చేయాలి

### నూతన హనుమాన్ జిమ్‌ను ప్రారంభించిన సీఐ కరుణాకర్

**హుజూరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** ప్రతి మనిషి తన జీవన శైలిలో వ్యాయామం అలవాటు చేసుకోవాలని హుజూరాబాద్ పట్టణ సీఐ కరుణాకర్



అన్నారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ...ప్రస్తుత జీవన విధానం లో శారీరక వ్యాయామం కోసం ఒక గంట సమయం కేటాయించా లన్నారు. వ్యాయామంతో శారీరకంగా ఫిట్‌నెస్‌గా ఉండడంతో పాటు మానసిక ఆందోళనలు దూరమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ యజమాని దాసరి రవి, పదారి కొమురయ్య, దాసరి రాజమౌళితో పాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.



## వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు చర్యలు

**జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 01 (జనం సాక్షి);**
వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక శాఖ, అటవీ శాఖ, కార్మిక శాఖ, వ్యవసాయ శాఖ వివిధ శాఖల ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం సమీక్ష నిర్వహించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో రూపొం దించిన పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ వేసవి కాలంలో వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఆశ కార్యకర్త నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే ముందస్తుగానే చేయించాలని ఆదేశించారు.మున్సిపల్, తహసీల్ కార్యాలయాలు, బస్టాండ్లు, జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో మంటలు వ్యాపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.మూగ జీవాల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల్లో నీటి తొట్ల నిర్వహణ పక్కాగా ఉండేలా చూడాలని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలపై పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాటి సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇట్టి సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, వైద్యాధికారి రజిత, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ అధికారులు అన్వర్, సుమలత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, కార్మిక శాఖ అధికారి నజీర్, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, పశు సంవర్ధక శాఖా అధికారి రవీందర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా రవాణాశాఖా అధికారి లక్ష్మణ్ కుమార్, పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని

## బోధన్ సబ్ కలెక్టర్ కు వినతి

**బోధన్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్, పుట్టి నడిపి నాగన్న, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్ లు మాట్లాడుతూ, బోధన్ డివిజన్ పరిధిలో రైతులు వరి కోతలు మొదలయినా రాష్ట్ర ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలేదన్నారు. వరి కోతలు మొదలుకాగానే అకాల వర్షాలు పడుతున్నాయని, అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. గత సంవత్సర వర్షాకాలం నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం బోధన్ మండల ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు, నాయకులు కాశ రవి, సిద్ధ పోశెట్టి, శ్రీపతి మల్లేష్, సుదర్శన్, వి.కిరణ్, మైసయ్య, గోపాల్, గంగాధర్, డి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని

**తహసీల్దార్ కు బీజేపీ నాయకుల వినతి**

**ఎడపల్లి, ఏప్రిల్ 1 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఎడపల్లి సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ దత్తాద్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు మోస్రా సాయికుమార్, వార్డ్ సభ్యులు దండి శంకర్, మరాఠ వీరేందర్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు బట్టు రాజు, బీజేపీ నాయకులు గంగుల అనిల్, కంజరి అభినవ్, చైతన్, ద్యాకం సాయరెడ్డి, దేరడి నగేష్, దేవర్ల శ్రీను, అనిరుద్ గౌడ్, మార సాయి, నిశాంత్, కదం శేఖర్, పెరుగు రాజు, మల్లెపూల నర్సింగ్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## కూలిన చలువ పందిళ్లు పలువురికి గాయాలు

**జయంతి ఉత్సవాల్లో తప్పిన భారీ ప్రమాదం**

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం అంటూ ఆరోపణ**

**మల్యాల ఏప్రిల్ 1 (జనంసాక్షి)**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి వేడుకలకు కేశఖండనం వద్ద అధికారులు ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు బుధవారం ఉదయం 4 గంటల సమయంలో కూలిపోవడంతో పలువురికి గాయాలయ్యాయి,ప్రమాద సమయంలో సంఘటన స్థలంలో అధిక సంఖ్యలో భక్తులు లేకపోవడం వల్ల భారీ ప్రమాదం ప్రమాదం తప్పింది.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు, సుమారుగా 10 మందికి పైగా స్వల్ప గాయాలయ్యాయిని నాణ్యతా లోపం వల్లే ప్రమాదం జరిగిందని,పందిరి ఏర్పాటు చేసే విధానంలో సరైన జాగ్రత్త పాటించకపోవడం వల్ల కూలిపోయిందని,విద్యుత్ తీగలు సైతం తెగిపోయినట్లు నాయి బ్రాహ్మణులు తెలిపారు.జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి కేశఖండనం కోసం ప్రతి సంవత్సరం వస్తున్నామని అధికారులు స్పందించి తమకు కనీస అవసరాలు సమకూర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. గాలి వాన వల్లే పందిళ్లు కూలాయని అధికారులు చెబుతున్న రెండు రోజుల క్రితం గాలివాన వచ్చింది కానీ బుధవారం ఎలాంటి గాలి వాన లేదని పలువురు పేర్కొన్నారు.



## కొండగట్టులో నేడే చిన్న హనుమాన్ జయంతి

**మల్యాల ఏప్రిల్ 1 (జనం సాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం గురువారం చిన్న జయంతి (చైత్ర పౌర్ణమి) సందర్భంగా ప్రత్యేక అలంకరణలతో దీక్షా స్వాములకు భక్తులకు దర్శనం ఇవ్వమన్నాడు,దీక్షా స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామికి ముడుపు కట్టి భక్తితో మండల 41 రోజులు,అర్థ మండల 21 రోజులు,పావు మండల 11 రోజుల దీక్షలు తీసుకున్న స్వాములు భక్తితో తమ శక్తి కొద్ది కొలిచి దీక్షా నియమాలు పాటించి స్వాములు భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచి ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర,కర్ణాటక,చత్తీస్ గడ్ నుంచి పాదయాత్రతో వాహనాలలో స్వామివారిని దర్శించుకోవడానికి బుధవారం సాయంత్రం వరకే కొండపైకి చేరుకుంటున్నారు,మాలవిరమణ చేసి, కేశఖండనము,కోనేరు పవిత్ర స్నానమాచరించి స్వామివారిని దర్శించుకుంటారు.ఆలయ పరిసర ప్రాంతాలకు కొండంత కాషాయం మయింది,ఆలయ అధికారులు వేడుకలకు వచ్చే దీక్ష సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్,తాగునీరు,పారిశు ద్ధ్య సౌకర్యాల కోసం చోట్ల ఏర్పాట్లు చేశారు.లడ్డూ పులిహోర ప్రసాదాలను భక్తుల కోసం సిద్ధం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సొంతింటి కల నెరవేరిన వేళ

**◆ పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ పథకం.. ◆ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగిన పూర్తి చేసుకోవాలి.. ◆ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి.. ◆ ఇందిరమ్మ ఇల్లు కట్టించి తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందని లబ్ధిదారుల సంతోషం.. ◆ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు లబ్ధిదారుల..**

**చిగురుమామిడి ఏప్రిల్01 (జనం సాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లలో కొత్త వెలుగులు నింపాయని,ఎన్నో ఏళ్ల సొంతింటి కల నిజం కావడంతో పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లే గ్రామంలో ప్రజా ప్రభుత్వంలో భాగంగా ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు బరిగెల మమత రాజుల గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ గృహప్రవేశం కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ కొన్నేళ్లుగా పూరిగుడిసెల్లో,అద్దెఇళ్లలో నివసించిన వారు ఇప్పుడు శాశ్వత ఇందిరమ్మ ఇళ్లలోకి ప్రవేశిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా పార్టీలకతీతంగా పేదలను గుర్తించి 5లక్షలు రూపాయలు విడుదల వారీగా మంజూరు వస్తున్నట్లు చెప్పారు.పేదలకు డబల్ బెడ్ రూములు ఇస్తామని హామీలు ఇచ్చి 15ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదప్రజలను మోసం చేసిందన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరితగిన నిర్మాణం పూర్తి చేసుకోవాలని వారు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సొంతింటి కల తీరడంతో,తమ కష్టాలు తీరాయని,గౌరవప్రదమైన జీవితం గడపడానికి ఈ ఇళ్లు ఎంతో సహాయ పడుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్,సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క



రాజ్ కుమార్,ఇందుర్తి సర్పంచ్ చింతపుల నరేందర్, ఓగులాపూర్ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి బండారి అరుణ్ కుమార్,ఉపసర్పంచ్ గునుకుల లతఅశోక్ రెడ్డి,డీసీసి జిల్లా సభ్యుడు చిట్టుమల్ల రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూదరి వేణు గౌడ్,చిట్యాల బాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కూన బాలయ్య,డైరెక్టర్లు బోడిగ పరుశ రాములు,ఎండి కుతుబుద్దిన్,కాంగ్రెస్ నాయకులు వెన్నం రాజిరెడ్డి,కూనచ్చుల మహేందర్ ముదిరాజ్ ,వార్డు సభ్యులు బరిగేల మోహన్,కూన రాజయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.